# హైదరాబాద్ రాజ్యంలో స్వాతంత్ర్యోద్యమం

**1.** హైదరాబాద్ రాజ్య కాంగ్రెస్‌ను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసిన హైదరాబాద్ ప్రధాని ఎవరు?
1) సాలార్‌జంగ్ 2) మీర్‌అలం
3) షాన్‌వాజ్ ఖాన్ 4) అక్బర్‌హైదర్

**2.** హైదరాబాద్ రాజ్యంలో ఏ పేరుతోనైనా జాతీయోద్యమం తలెత్తినట్లయితే ప్రతిఘటిస్తామని ప్రకటించిన సంస్థ-
1) అంజుమాన్ ఇత్తిహాద్-ఉల్-ముస్లమాన్
2) ఆర్య సమాజం
3) ఇస్లామిక్ పరిషత్తు
4) ముస్లింలీగ్

**3.** 'క్విట్ ఇండియా' ఉద్యమం సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి రైల్వే స్టేషన్‌లో అరెస్టయిన నాయకుడెవరు?
1) బూర్గుల రామకృష్ణారావు
2) మాడపాటి హనుమంతరావు
3) డాక్టర్ మెల్కోటే
4) రామానందతీర్థ

**4.** హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయాలనే ప్రయత్నాల్లో భాగంగా కాంగ్రెస్ బహిరంగ సమావేశాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసింది?
1) 1946 2) 1947 3) 1945 4) 1944

**5.** హైదరాబాద్‌లో ప్రజలు పోటీపడి జాతీయ జెండాలను ఎప్పుడు ఎగరవేశారు?
1) 1948 సెప్టెంబరు 4 2) 1947 ఆగస్టు 15
3) 1947 ఆగస్టు 13 4) 1947 ఆగస్టు 18

**6.** 1947 మేలో హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడు ఎవరు?
1) నారాయణరావు 2) దిగంబరరావు బిందు
3) రామానందతీర్థ 4) రావి నారాయణరెడ్డి

**7.** హైదరాబాద్ విలీనోద్యమానికి కేంద్ర కార్యాలయం ఎక్కడ ఏర్పడింది?
1) బొంబాయి 2) విజయవాడ 3) మద్రాసు 4) ఢిల్లీ

**8.** హైదరాబాద్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘ ప్రథమ సమావేశం ఎక్కడ జరిగింది?
1) హైదరాబాద్ 2) ఢిల్లీ
3) ఔరంగాబాద్ 4) షోలాపూర్

**9.** హైదరాబాద్ విలీనోద్యమానికి తెలంగాణ ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ నెలకొల్పారు?
1) విజయవాడ 2) కాకినాడ
3) ఏలూరు 4) కర్నూలు

**10.** హైదరాబాద్ విలీనోద్యమంలో భాగంగా సరిహద్దు శిబిరాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కర్నూలు 2) అలంపురం
3) పరిటాల 4) కోదాడ

**11.** విలీనం కోసం హైదరాబాద్‌లో సత్యాగ్రహాన్ని ప్రారంభించిందెవరు?
1) దిగంబరరావు బిందు
2) బూర్గుల రామకృష్ణారావు
3) మాడపాటి హనుమంతరావు
4) రామానందతీర్థ

**12.** నిజాంపై బాంబు వేశాడనే అభియోగంతో ఎవరిని అరెస్ట్ చేశారు?
1) రామనందతీర్థ 2) కొండా లక్ష్మణ్ బాపూజీ
3) రాజలింగం 4) హయగ్రీవాచారి

**13.** ఔరంగాబాద్‌లో వందేమాతర ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) రామానందతీర్థ 2) అవినాష్ గైక్వాడ్
3) గోవిందదాస్‌ష్రాఫ్ 4) జస్వంతరావు సింధియా

**14.** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన వందేమాతర ఉద్యమంలో పాల్గొన్నవారు-
1) పి.వి. నరసింహారావు
2) మాడపాటి హనుమంతరావు
3) బూర్గుల రామకృష్ణారావు
4) భాషా సుబ్బారావు

**15.** వందేమాతర ఉద్యమకాలంనాటి హైదరాబాద్ రాజ్యాంగ వ్యవహార కార్యదర్శి ఎవరు?
1) కాశిం రజ్వీ 2) అలీవర్‌యార్‌జంగ్
3) హైదర్‌అలీ 4) మీర్‌అలం

**16.** వందేమాతర ఉద్యమం సందర్భంగా విద్యార్థుల బహిష్కరణ పర్వం ఎప్పుడు మొదలైంది?
1) 1938 నవంబరు 30 2) 1938 నవంబరు 18
3) 1938 డిసెంబరు 1 4) 1938 డిసెంబరు 14

**17.** ఏ పర్వదినం సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు?
1) దసరా ఉత్సవాలు 2) కృష్ణాష్టమి ఉత్సవాలు
3) బక్రీద్ ఉత్సవాలు 4) రంజాన్ ఉత్సవాలు

**18.** హైదరాబాద్ రాజ్య కాంగ్రెస్ నిషేధం సందర్భంగా జరిగిన సత్యాగ్రహోద్యమ మొదటి డిక్టేటర్ (నియంత)గా నియమితులైంది-
1) శ్రీనివాసరావు బోరీకర్
2) జనార్ధన్‌రావు దేశాయ్
3) రామానందతీర్థ
4) గోవిందరావు నావల్

**19.** 1939-40 సంవత్సరమంతటా స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధిగా కాంగ్రెస్‌పై నిషేధాన్ని తొలగింపజేయడానికి నిజాం ప్రభుత్వంతో రాయబారాలు సాగించిందెవరు?

**A.P.P.S.C.**
**GROUP -II, Paper-II, Section-I**
**ఆంధ్రుల చరిత్ర**

1) రామానందతీర్థ
2) జనార్ధన్‌రావు దేశాయ్
3) దామోదర్ సత్వలేకర
4) కాశీనాథరావు వైద్య

**20.** హైదరాబాద్ కాంగ్రెస్ పేరును ఏ విధంగా మార్చడానికి నాయకులు సిద్ధపడ్డారు?
1) హైదరాబాద్ నేషనల్ కాన్ఫరెన్స్
2) హైదరాబాద్ కాన్ఫరెన్స్
3) హైదరాబాద్ కౌన్సిల్
4) హైదరాబాద్ నేషనల్ కౌన్సిల్

**21.** హైదరాబాద్ కాంగ్రెస్ పేరు మార్పును ముందుగా సూచించిందెవరు?
1) రామానందతీర్థ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) మహాత్మాగాంధీ 4) వల్లభాయ్‌పటేల్

**22.** హైదరాబాద్‌లో క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా రెసిడెన్సీ భవనంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి నిర్బంధానికి గురైంది-
1) రమా మెల్కోటే
2) కొండా లక్ష్మణ్ బాపూజీ
3) పద్మజానాయుడు
4) రావి నారాయణరెడ్డి

**23.** హైదరాబాద్ రాజ్య కాంగ్రెస్‌పై ఉన్న నిషేధాన్ని నిజాం ప్రభుత్వం ఎప్పుడు తొలగించింది?
1) 1946, ఏప్రిల్ 2) 1946 మే
3) 1945 జూన్ 4) 1945 జులై

**24.** 1946లో భారతదేశానికి వచ్చిన కేబినెట్ మిషన్‌తో మంతనాలు సాగించిన హైదరాబాద్ ప్రభుత్వ కార్యవర్గానికి అధ్యక్షత వహించిందెవరు?
1) మీర్‌అలీ 2) చటారీనవాబ్
3) షాఅలం 4) మీర్‌అలం

**25.** హైదరాబాద్ రాజ్య కాంగ్రెస్‌పై నిషేధాన్ని ఎత్తివేయగానే ఆ సంస్థకు అధ్యక్షుడిగా ఎన్నికైంది ఎవరు?
1) కృష్ణదూబే
2) కేశవరావు కరోట్కర్
3) దామోదర్ సత్వలేకరి
4) రామానందతీర్థ

**26.** నిషేధం తర్వాత హైదరాబాద్ రాజ్య కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?
1) 1946 మే 2) 1946 ఆగస్టు
3) 1947 మార్చి 4) 1947 మే

**27.** హైదరాబాద్ విలీనోద్యమంలో భాగంగా కర్ణాటక ప్రాంతం కోసం ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మైసూర్ 2) బీదర్
3) గడగ్ 4) కోలారు

appscgroup.blogspot.com

**28.** ఇత్తేహాద్ - ఉల్ - ముసల్మాన్ సంస్థ ఎప్పుడు ఏర్పడింది?
1) 1924 2) 1927
3) 1922 4) 1926

**29.** ఇత్తేహాద్-ఉల్-ముసల్మాన్ సంస్థ ప్రథమ అధ్యక్షుడు ఎవరు?
1) నవాబ్ సదర్‌యార్‌జంగ్
2) నవాబ్ దిలావర్‌జంగ్
3) నవాబ్ భక్తియారుద్దీన్
4) అబ్దుల్ ఖాదర్‌సిద్ధిఖీ

**30.** నామమాత్రంగా ఉన్న ఇత్తేహాద్-ఉల్-ముసల్మాన్ సంస్థలో తీవ్రత ఎప్పుడు పెరిగింది?
1) 1928 2) 1933 3) 1936 4) 1938

**31.** ఇత్తేహాద్-ఉల్-ముసల్మాన్ సంస్థలో తీవ్రత పెరిగినప్పుడు దాని అధ్యక్షుడు ఎవరు?
1) సదర్‌యార్‌జంగ్
2) మోల్వాఅబ్దుల్ ఖాదర్ సిద్ధిఖీ
3) మహాబత్‌జంగ్
4) బహదూర్ సదర్‌యార్‌జంగ్

**32.** ఇత్తేహాద్-ఉల్-ముసల్మాన్ సంస్థకు అనుబంధంగా ఒక వాలంటీర్ దళాన్ని ఏర్పాటుచేయాలని సలహానిచ్చిందెవరు?
1) సదర్‌యార్‌జంగ్
2) మొహియుద్దీన్
3) సయ్యద్ మహ్మద్ హసన్
4) బహదూర్‌జంగ్

**33.** ఇత్తేహాద్ - ఉల్ - ముసల్మాన్ సంస్థకు అనుబంధంగా రజాకారు అనే వాలంటీరు దళాన్ని ఏర్పాటు చేసినప్పుడు దాని అధ్యక్షుడు ఎవరు?
1) బహదూర్‌జంగ్ 2) రఫీఖాన్
3) అక్బరుద్దీన్ 4) అక్బర్ హైదరీ

**34.** 30 మంది రజాకార్ల నాయకుల్ని ఏమంటారు?
1) కబీర్ 2) సలార్ 3) ఆరిజ్ 4) ఇక్తాదార్

**35.** రజాకార్ల జిల్లా నాయకుడు ఎవరు?
1) సలార్ 2) సలార్-ఎ-సగీర్
3) ముక్తేదార్ 4) సలార్-ఇ-కబీర్

**36.** రజాకార్ల కేంద్ర సంస్థ-
1) సలార్-ఎ-సగీర్ 2) సలార్-ఇ-కబీర్
3) అఫ్సర్-ఎ-అలా 4) దివాన్-ఇ-ఆరిఫ్

**37.** రజాకార్ల వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1940 ఆగస్టు 2) 1940 అక్టోబరు
3) 1941 నవంబరు 4) 1941 ఆగస్టు

**38.** రజాకార్ల వ్యవస్థను ఎవరు ప్రారంభించారు?
1) బహదూర్ అలీజంగ్ 2) సదర్‌యార్‌జంగ్
3) సయ్యద్ హుస్సేన్ 4) హుస్సేన్‌అలీ

**39.** రజాకార్ల సంస్థ ఎప్పుడు వికృత రూపం దాల్చింది?
1) 1942 2) 1944 3) 1946 4) 1945

**40.** రజాకార్ల సంస్థ ఎవరి అధ్యక్షతన వికృత రూపం దాల్చింది?
1) సదర్‌యార్ జంగ్ 2) హుస్సేన్ అలీ
3) కాశిం రజ్వీ 4) చతేరి నవాబ్

**41.** రజాకార్లకు ఎప్పుడు తుపాకులు సరఫరా చేశారు?
1) 1942 2) 1943 3) 1945 4) 1947

**42.** నిజాం హైదరాబాద్ రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నిస్తే నిజాం ప్రభుత్వంపై ప్రత్యక్ష చర్యకు సిద్ధమవుతామంటూ బెదిరించిందెవరు?
1) చతేరి నవాబు 2) అక్బర్ హైదరీ
3) కాశిం రజ్వీ 4) సదర్‌యార్‌జంగ్

**43.** ఆర్య సమాజానికి ప్రామాణికమైన గ్రంథం ఏది?
1) సత్యార్థ ప్రకాశిక 2) వేదార్థ దీపిక
3) వేదార్థ ప్రకాశిక 4) జ్ఞాన దీపిక

**44.** 'దీన్‌దార్' ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1922 2) 1926 3) 1929 4) 1934

**45.** హైదరాబాద్ రాజ్యంలో దీన్‌దార్ ఉద్యమం ఎక్కడ ప్రారంభమైంది?
1) తెలంగాణ 2) కర్ణాటక
3) మరాఠా ప్రాంతం 4) రాయలసీమ

**46.** ఆర్య సమాజ పత్రిక 'వేదిక్ ఆదర్శ'ను హైదరాబాద్ ప్రభుత్వం ఎప్పుడు నిషేధించింది?
1) 1921 2) 1926 3) 1930 4) 1935

**47.** మహాత్మా నారాయణస్వామి హైదరాబాద్‌లోకి ఎప్పుడు ప్రవేశించారు?
1) 1938 జనవరి 21 2) 1938 జనవరి 14
3) 1939 నవంబరు 18 4) 1939 డిసెంబరు 4

**48.** వందేమాతరం రామచంద్రరావుకు ఆ పేరు ఎలా వచ్చింది?
1) జైలులో వందేమాతరం గీతం ఆలపించినందుకు
2) వందేమాతరం ప్రథమంగా ఆలపించడం వల్ల
3) వందేమాతర గీతాన్ని రాసినందుకు
4) వందేమాతరాన్ని ఆంధ్రలో ప్రవేశపెట్టినందుకు

**49.** రజాకార్లు ఏ మిషతో గ్రామాలను దోచేవారు?
1) పోలీసు విధుల నిర్వహణకు
2) కమ్యూనిస్టులను ఏరివేస్తామనే మిషతో
3) పాఠశాలలను నడిపే మిషతో
4) పన్నుల వసూలు మిషతో

**50.** 'హైదరాబాద్ డే'ను ఎప్పుడు పాటించారు?
1) 1938 అక్టోబరు 24 2) 1938 సెప్టెంబరు 9
3) 1938 ఆగస్టు 27 4) 1939 ఆగస్టు 27

appscgroup.blogspot.com

సమాధానాలు: 1)4 2)1 3)4 4)2 5)2 6)3 7)1 8)4 9)1 10)3 11)4 12)2 13)3 14)1 15)2 16)1 17)1 18)3 19)4 20)1 21)2 22)3 23)1 24)2 25)4 26)4 27)3 28)2 29)1 30)4 31)2 32)3 33)1 34)2 35)4 36)3 37)2 38)1 39)3 40)3 41)4 42)3 43)1 44)3 45)2 46)4 47)1 48)1 49)2 50)1.